# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 03

మంగళవారం | 20 జూన్ 2023 | పేజీలు : 06 | వెల రూ. 5

# విలువలతో కూడిన విద్యే లక్ష్యం

## ఘనంగా డీపీఎస్ వరంగల్ ఫౌండేషన్ డే వేడుకలు



**వరంగల్ వాయిస్, పెద్ద పెండ్యాల్ :** ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీబీఎస్ఈ పాఠశాల 10వ ఫౌండేషన్ డే వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచే రంగురంగుల సీతాకోకచిలుకల్లాంటి చిన్నారుల రాకతో సందడి స్కూల్లో సందడి వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమానికి కాళోజి వైద్య విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ డా.దేవులపల్లి ప్రవీణ్ కుమార్,ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా.దేవులపల్లి అశ్విని దాసు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్కూల్ ప్రాంగణంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతాకావిష్కరణ గావించారు. పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ 10సంవత్సరాల ఈ ప్రస్థానంలో ఎదురైన ఒడిదొడుకులను విద్యార్థులతో పంచుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన డీపీఎస్ వరంగల్ పూర్వ విద్యార్థులను అభినందిచారు. పాఠశాల ప్రారంభం నుంచి తమపై నమ్మకముంచిన తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యతోనే ఈ స్థాయికి చేరుకున్నామని, అందుకు తోడ్పడిన ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్య అతిథి డా.దేవులపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్య అనేది కేవలం విషయాలు నేర్చుకోవడం కాదని, అది మన మెదడుకు పదునుపెట్టడం లాంటిదన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే గొప్పస్థాయికి చేరుకోగలరని సందేశాన్నిచ్చారు. డా.దేవులపల్లి అశ్విని మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లితండ్రులు గర్వించేలా, జీవితాల్లో స్థిరపడాలని సూచించారు.డిపియస్ వరంగల్ 10వ ఫౌండేషన్ డే లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వైస్ ప్రెసిడెంట్ రాకేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్, పిళ్ళై మంజుమోల్‌శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్, కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

*Evening Daily*

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 04 బుధవారం | 21 జూన్ 2023 | పేజీలు : 06 | వెల రూ. 5

# డీపీఎస్‌లో యోగా దినోత్సవం



**వరంగల్ వాయిస్, పెద్ద పెండ్యాల్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద పెండ్యాల్ లోని డిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. యోగా టీచర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాలైన ఆసనాలు వేయించి ఆవశ్యకతను ప్రతిదినం యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, యోగా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఉపాధ్యాయులు యోగాసనాలు వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరోగ్యకరమైన మానవ జీవనానికి, యోగాసనాలు ఎంతగానో ఉపయోగకరమని ప్రిన్సిపాల్ పిళ్ళై మంజుమోల్ శివశంకర్ ఉపన్యసించారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆసనాలు వేసిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ రవికిరణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి అభినందించారు.